


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 28-01-2023 సంపుటి : 04 సంచిక : 137 పేజీలు : 4 వెల : రూ 3-00


## మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్: సీఎం జగన్



తాడేపల్లి: వైద్య ఆరోగ్య శాఖపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇవాళ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షలో మంత్రి విడదల రజిని, ఏపీ సీఎస్ జవహార్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీం జగన్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీలో మార్చి 1 నుంచి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే.. అదే రోజు నుంచి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఆస్పత్రుల సందర్శన ప్రారంభించాలన్నారు. మార్చి 1వ తేదీ నుంచే.. గోరుముద్దలో భాగంగా వారానికి మూడుసార్లు పిల్లలకు రాగిమాల్ట్ పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్పటికే ఉన్న, కొత్తగా నిర్మిస్తున్న అన్ని బోధనాసుపత్రుల్లో క్యాన్సర్ నివారణా పరికరాలు, చికిత్సలతోపాటు, కాథ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు.



## అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర జరుగుతోంది

### సజ్జల సంచలన వ్యాఖ్యలు

అమరావతి జనవరి 27 వైఎస్ వివేకా హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సీబీఐ నోటీసులు జారీ చేయడంపై ఏపీ ప్రభుత్వ సలహాదారు ఆ పార్టీలో నెంబర్ టూగా చలామణి అవుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. సీఎం జగన్ కు బంధువు అయిన వైఎస్ అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర జరుగుతోందని సజ్జల సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలోని టీడీపీ స్లీపర్ సెల్స్ (పరోక్షంగా సుజనా చౌదరి సీఎం రమేశ్ వంటి వారిని ఉద్దేశించి) వైఎస్ అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా చక్రం తిప్పుతున్నారని సజ్జల ఆరోపించారు. కాగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై సజ్జల మండిపడ్డారు. పవన్ ఏ ప్రాతిపదికన ఆ వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక అంశంపై మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ కంటే ఎక్కువ నిధులు మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు తన ప్రభుత్వంలో ఐదేళ్లలో ఎస్సీ ఎస్టీలకు రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. సీఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం మూడేళ్లలోనే ఎస్సీ ఎస్టీలకు రూ.48 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. చంద్రబాబు స్క్రిప్ట్ చదివే “విజిటింగ్ గెస్ట్” పవన్ కల్యాణ్ అని సజ్జల



తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు చేతిలో పవన్ రిమోట్ ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పొత్తులపై పవన్ కళ్యాణ్ మూడు ఆప్షన్స్ వింటుంటే నవ్వు వస్తోందని చెప్పారు. లాభం లేకున్నా చంద్రబాబుకు మద్దతివ్వడం వల్ల కలిగే నాలుగో ఆప్షన్ ఏమిటో కూడా చెప్పాలని పవన్ ను కోరారు. తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి వైఎస్ జగనేనని తేల్చిచెప్పారు. మరి టీడీపీ జనసేన కూటమిలో ముఖ్యమంత్రి అభ్యర్థి పవన్ లోకేష్ చంద్రబాబుల్లో ఎవరో చెప్పాలని కోరారు. ప్రతిపక్షాలకు వైఎస్సార్సీపీ భయపడదని సజ్జల తేల్చిచెప్పారు. టీడీపీ జనసేన విడివిడిగా పోటీ చేసినా కలిసి పోటీ చేసినా ఎన్నికలను ఎదుర్కొనేందుకు వైఎస్సార్సీపీ సిద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్షాల పొత్తులకు సంబంధించి వైఎస్సార్సీపీ గెలుపు అవకాశాలపై ఎలాంటి ప్రభావం లేదన్నారు. కాగా సజ్జల వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వైఎస్ అవినాష్ రెడ్డిని వైఎస్ వివేకా హత్య కేసులో విచారణకు రావాలని సీబీఐ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి 28న హైదరాబాద్ లో విచారణకు అవినాష్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆయనను అరెస్టు చేసే అవకాశముందనే ప్రచారం కూడా సాగుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో సజ్జల వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికి ఉంటుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## పవన్ వ్యాఖ్యలపై మంత్రి అంబటి ఆసక్తికర ట్వీట్

అమరావతి: పవన్ కల్యాణ్ తీరును మంత్రి అంబటి రాంబాబు ఎండగట్టారు. ట్విటర్ వేదికగా



చురకలు అట్టించారు. ‘‘పవిత్రమైన దీపారాధనతో సిగరెట్టు ముట్టించుకునే వాడని..స్వర్గంలో ఉన్న తన తండ్రినే అవమానపరిచే పుత్రుడు సమాజానికి అవసరమా?” అంటూ అంబటి రాంబాబు ట్వీట్ చేశారు. మంత్రి అంబటి మరో ఆసక్తికర ట్వీట్ చేశారు. “ఎలుక తోలు తెచ్చి 400 రోజులు ఉతికినా నలుపు నలుపే గానీ తెలుపు రాదు! గావంచ కట్టినోడల్లా గాంధీ కాలేదు పాదయాత్ర చేసినోడల్లా నాయకుడూ కాలేడు!” అంటూ లోకేష్ పాదయాత్రపై మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

చంద్రబాబు డైరెక్షన్‌లో పవన్: నారాయణ స్వామి

పవన్ నీచ రాజకీయాలను డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యమంటే ఏంటో తెలియని పవన్‌కల్యాణ్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బూతులు మాట్లాడి ప్రజల్ని రెచ్చగొడుతున్నారన్నారు.

## తండ్రి మద్దతు కాదు.. ప్రజాభిమానం కావాలి

### లోకేష్ కి విజయసాయి హితవు



విశాఖపట్నం టీడీపీ యువనేత లోకేష్ జనం గొంతుగా మారాలంటే తండ్రి చంద్రబాబునాయుడు మద్దతు ఒక్కటే సరిపోదని, ముందుగా ప్రజల విశ్వాసం పొందాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపి వి.విజయసాయిరెడ్డి అన్నారు. ఆయన ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత 44 నెలలుగా అందిస్తున్న జనరంజక పాలన– అసాధ్యమనుకున్న ఎన్నో ప్రజాహిత చర్యలను సుసాధ్యం చేస్తోందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలూ గరిష్ఠ సంతృప్త స్థాయిలో జీవనం సాగిస్తున్నారని అన్నారు. అయితే, 2019లో ప్రజలు తిరస్కరించిన తెలుగుదేశం నేడు దిక్కుతోచని స్థితికి చేరిందని చెప్పారు. రాజకీయ చౌరాస్తాలో నిలబడి గమ్యం కనబడని దిశగా అడుగులేస్తోందన్నారు. అందుకే, ఎలాగైనా ప్రజలకు వరసగా కొన్ని వారాలు కనపడడానికి టీ–డీపీ అధినేత కుమారుడు నారా లోకేశ్ పాదయాత్రకు దిగుతున్నాని చెప్పారు. జనం మధ్య నడవడానికి తెగ ప్రయాస పడుతున్నాడని అన్నారు. ఈ సందర్భంగా అతను ప్రజలకు రాసిన లేఖలో ఇచ్చిన హామీలు హాస్యాస్ప దంగా ఉన్నాయన్నారు. అసలు సమస్యలే లేని రాష్ట్రంలో వాటి పరిష్కారానికి సారథి అవుతానని లోకేశ్ ఈ లేఖలో హామీ ఇచ్చాడని అన్నారు. పేద, సామాన్య ప్రజానీకం మేలు అంటేనే పట్టని ఈ ‘యువనేత’ తాను సకల జనుల గొంతుక అవుతానని చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని మండిపడ్డారు. ముందు ఈ పాదయాత్ర పుణ్యమా అని అఖిలాంధ్ర ప్రజనీకం గురించి చినబాబు తెలుసుకుంటే చాలున్నారు.

## కుప్పం నుంచి యువగళం

### పాదయాత్ర ఆరంభించిన లోకేష్



తిరుపతి, జనవరి 27,యువగళాన్నివినిపించేందుకు నారా లోకేష్ సిద్ధమయ్యారు. పసుపు దళాన్ని నడిపించేందుకు బయలుదేరారు. పార్టీ కార్యకర్తలు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర కుప్పంలో కోలాహలంగా ప్రారంభమైంది. జనవరి 27 ఉదయం 11గంటలకు కుప్పంలోని వరదరాజస్వామి ఆలయం నుంచి యాత్ర మొదలైంది. ఇది ఓ రకంగా తెలుగుదేశం పార్టీ అధికారిక ఎన్నికల ప్రచార యాత్ర. తనను తాను నిరూపించుకునేందుకు నారా లోకేష్ తలపెట్టిన యాత్ర..! 400రోజులు.. 4వేల కిలోమీటర్ల జరిగే ఈ యాత్రకు తొలి అడుగు తండ్రి నియోకవర్గం కుప్పం నుంచి వేశారు లోకేష్. ఈ యాత్ర పూర్తైతే.. ఇప్పటి వరకూ రాష్ట్రంలో నిర్వహించిన అతిపెద్ద రాజకీయ పాదయాత్రగా నిలుస్తుంది. అమ్మా–నాన్నలు.. అత్తమామలు ఇతర కుటుంబ సభ్యులు ఆశీస్సులు తీసుకుని... దేవాలయాలు, దర్గాలు, చర్చిలలో ప్రార్థనలు చేసి తండ్రి నియోజకవర్గానికి చేరుకున్నారు లోకేష్. రాజకీయాలకు సంబంధించి లోకేష్.. మొట్టమొదటి అడుగు పడింది కూడా కుప్పంలోనే . 2009లో తన తండ్రి తరపున లోకేష్ కుప్పం నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. ఇప్పుడు అక్కడి నుంచే రాజకీయ ప్రస్థానంలో కీలకమైన అడుగు వేస్తున్నారు. పాదయాత్రకు అనుమతి వస్తుందా లేదా అన్న అనుమానాలు వ్యక్తమైన వేళ.. షరతులతో కూడిన అనుమతి వచ్చింది. 400రోజులు జరిగే యాత్రకు ప్రస్తుతానికి 3 రోజులకు పర్మిషన్ లభించింది.

400 రోజులు 125 నియోజకవర్గాలు 4వేల కిలోమీటర్లు... 400 రోజులు జరిగే సుదీర్ఘ పాదయాత్రలో తొలిరోజు యాత్ర అంతా కుప్పం పట్టణంలోనే సాగుతోంది. ఓ పది కిలోమీటర్లు మాత్రమే యాత్ర చేసి కుప్పంలో భారీ బహిరంగసభను నిర్వహించనున్నారు. చంద్రబాబు మినహా మిగిలిన నాయకులు ఈ సభకు హాజరవుతన్నారు. లోకేష్ మామ, పార్టీ నాయకుడు బాలకృష్ణతోపాటు.. పార్టీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇతర లీడర్లు పాల్గొననున్నారు. ప్రతి నియోజకవర్గంలో మూడు రోజుల పాటు సాగేలా యాత్ర సాగనుంది. మొత్తం 125 నియోజకవర్గాలను ఈ యాత్ర ద్వారా చుట్టి రానున్నారు. వచ్చే ఎన్నికల వరకూ సాగే ఈ యాత్ర ఎన్నికలనే టార్గెట్ చేసినప్పటికీ ఫోకస్ మాత్రం యూత్ పైన ఉండేలా చూసుకున్నారు. ఈ విషయంలో లోకేష్ చాలా స్పష్టమైన వైఖరితో ఉన్నట్లు అర్థమవుతోంది. 2019 ఎన్నికలకు ముందు యువతకు నిరుద్యోగ భృతి అందించడంలో లోకేష్ కృషి ఉంది. కేవలం ప్రతి నెలా పెన్షన్ అన్నట్లుగా కాకుండా దానికొక పోర్టల్ ను.. తీసుకొచ్చి స్కిల్ డెవలప్మెంట్ ను కూడా అనుసంధానం చేశారు. అయినప్పటికీ 2019 ఎన్నికల్లో యువత ఓట్లను తెదేపా అంతగా పొందలేకపోయింది. ప్రత్యేక హోదా పోరాటాన్ని వైఎస్సార్సీపీ సాగించిన ప్రచారం కానీ.. యువనేతగా జగన్ మోహన రెడ్డి జనంలోకి చొచ్చుకుపోయిన విధానం వల్ల కానీ.. యువత ఓట్లను వైఎస్సార్సీపీ బాగానే పొందగలగింది. అయితే ఆ యువత కలలన్నీ వైసీపీ చెరిపేసిందని టీడీపీ భావిస్తోంది. హోదాపై ప్రజలను వైసీపీ నిలువునా మోసం చేసిందని.. కొత్త పరిశ్రమలు రాక.. ఉన్న భృతిని తీసేయడం వల్ల యూత్ చాలా అసంతృప్తితో రగిలిపోతున్నారని భావిస్తోంది. ఇప్పుడు తెలుగుదేశం నుంచి యువకుడైన లోకేష్ యూత్ ను టార్గెట్ చేసేలా ఈ యాత్ర సాగిస్తే బాగుంటుందని ఆలోచన చేశారు. యాత్రలో అన్ని అంశాలను ప్రస్తావించినా.. యాత్ర మాత్రం యువతే లక్ష్యంగా సాగనుంది. అందుకే యాత్రకు యువగళం అనే పేరునే ఖాయం చేశారు. ప్రతీచోట యువతను ఎక్కువ మందిని కలిసి వారి సమస్యలను వినడం.. వారితో గొంతు కలపడం అనే విధంగా యాత్రను డిజైన్ చేశారు. ఎమ్మెల్సీగా ఉన్నా.. మంత్రిగా పనిచేసినా కూడా రాజకీయంగా తాను వ్యక్తిగతంగా చేపట్టిన అతిపెద్ద కార్యక్రమం ఈ పాదయాత్ర. ఇంతకు ముందు జరిగిన పాదయాత్రలు వాళ్లని సీఎం కుర్చీలో కూర్చొబెట్టాయి. ఉమ్మడి ఏపీ వైఎస్సార్ , చంద్రబాబు చేసిన యాత్రలు వారిని సీఎం కుర్చీలో కూర్చొబెట్టాయి. రాష్ట్రం విడిపోయాక జగన్ చేసిన పాదయాత్రనే ఆయన్ను అధికారంలోకి తెచ్చిందని పార్టీ భావిస్తుంటుంది. తెలంగాణలో కూడా అన్ని పార్టీల నేతలు పాదయాత్రలు చేస్తున్నారు.

## జగన్ సర్కారుకు సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ



న్యూ ఢిల్లీ జనవరి 27 జగన్ సర్కారుకు సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. అహోబిలం మఠంపై ఏపీ ప్రభుత్వ కుట్రకు సుప్రీంకోర్టు బ్రేక్ వేసింది. అహోబిలం మఠం స్వాధీనం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఎత్తులను సుప్రీంకోర్టు చిత్తు చేసింది. మఠం సాధారణ కార్యకలాపాలతో ప్రభుత్వానికి సంబంధం ఏమిటని ప్రశ్నించింది. ఈ వ్యవహారంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎఎస్ ఓఖా ధర్మాసనం తేల్చి చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. మఠాన్ని ఎందుకు చేజిక్కించుకోవాలనుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డిని ధర్మాసనం ప్రశ్నించింది. ఆలయాలను, ధార్మిక క్షేత్రాలను ధర్మకర్తలకే వదిలేయాలని.. ప్రభుత్వ జోక్యం అవసరం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అహోబిలం మఠంలో ఈఓ నియామకాన్ని రాష్ట్ర హైకోర్టు తప్పుబట్టింది. హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది.

## నటి జమున మృతి పట్ల సీఎం జగన్ సంతాపం

తాడేపల్లి: ప్రముఖ సీనియర్ నటి జమున(86) శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె..హైదరాబాద్‌లోని స్వగృహంలోనే శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆమె మృతి పట్ల



పలువురు గ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇక, సినీ నటి, మాజీ ఎంపీ జమున మృతిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతితో తెలుగు చిత్రసీమలో స్వర్ణ యుగానికి తెరపడినట్లు అయ్యిందన్నారు. జమున కుటుంబ సభ్యులకు సీఎం వైఎస్ జగన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సంపాదకీయం

శనివారం 28-01-2023

## పరేడ్ లో స్త్రీ శక్తి......

గణతంత్ర వేడుకల్లో భాగంగా నిర్వహించిన వేడుకల్లో మహిళా శక్తి మెరిసింది. ఢిల్లీలో జరిగిన వేడుకల్లో మన దేశం తన సైనిక తేజాన్ని, సాంస్కృతిక సౌభ్రాతృత్వాన్ని, అంతర్గత వైవిధ్యాన్ని చాటుకుంది. జనవరి 26వ తేదీన నిర్వహించే పరేడ్ లో రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు జరిగే సైనిక కవాతు, రాష్ట్ర ప్రభుత్వాల శకటాల విన్యాసం, కళా బృందాల ఆట, పాటలతో అద్భుతంగా సాగింది. అయితే ఈశారి "మన శక్తి"లో స్త్రీ శక్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, త్రివిధ దళాలు ప్రాధాన్యం ఇచ్చాయి. అందువల్లే ఈ పరేడ్ స్త్రీ శక్తికి నిదర్శనంగా నిలించింది. పరేడ్ లో పాల్గొనే త్రివిధ దళాల కవాతు బృందాలకు పురుష ఆఫీసర్లు నాయకత్వం వహించి ముందు నడవడం ఆనవాయితీ. కానీ ఈసారి ముగ్గురు మహిళా ఆఫీసర్లకు నాయకత్వం స్థానం దొరికింది. నావికా దళంలో నావల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్ గా పని చేస్తున్న 29 ఏళ్ల లెఫ్టినెంట్ కమాండర్ దిశా అమృత్.. 144 మంది నావికులతో కూడి కవాతు బృందానికి నాయకత్వం వహించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో మిగ్-17 పైలట్ గా ఉన్న స్క్వాడ్రన్ లీడర్ సింధు రెడ్డి తన దళం తరపున 144 మంది గగన యోధులతో కవాతు నిర్వహించారు. మేడ్ ఇన్ ఇండియా ఆకాశ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ సిస్టమ్ కు లెఫ్టినెంట్ ఆకాశ్ శర్మ నాయకత్వం వహించారు. ఈ ముగ్గురు కాకుండా లెఫ్టినెంట్ డింపుల్ భాటి మోటార్ సైకిల్ విన్యాసాల దళంలో మేజర్ మహిమ కమ్యూనికేషన్ ఎక్విప్ మెంట్ బృందాల నాయకత్వంలో పాల్గొన్నారు. రాజధానిలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించిన గణతంత్ర పరేడ్ కూడా బాగా జరిగింది. సైనిక శక్తి సామర్థ్యాలతో పాటు, భారతీయ భిన్న సంస్కృతి, స్వదేశీ సామర్థ్యాలు, నారీ శక్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించారు. పరేడ్‌లోపాల్గొనే త్రివిధ దళాల కవాతు బృందాలకు పురుష ఆఫీసర్లు నాయకత్వం వహించి ముందు నడవడం ఆనవాయితీ. ఈసారి ముగ్గురు మహిళా ఆఫీసర్లకు నాయకత్వ స్థానం దొరికింది. నావికా దళంలో నావల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్‌గా పని చేస్తున్న లెఫ్టినెంట్ కమాండర్ దిశా అమృత్ (29) 144 మంది నావికులతో కూడిన కవాతు బృందాలకు నాయకత్వం వహించనుంది. బెంగళూరుకు చెందిన దిశ అమృత్ 2016లో నావికా దళంలో చేరక ముందు ఐటి రంగంలో పని చేసింది. ఎన్‌సిసి కాడెట్‌గా ఉన్నప్పటి నుంచి రిపబ్లిక్ డే పరేడ్‌పాల్గొంటున్న ఆమె ఈసారి ఈ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో మిగ్? 17 పైలెట్‌గా ఉన్న స్క్వాడ్రన్ లీడర్ సింధు రెడ్డి తన దళం తరఫున 144 మంది గగన యోధులతో కవాతు నిర్వహించనుంది. ఇక మేడ్ ఇన్ ఇండియా ఆకాశ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ సిస్టమ్‌కు లెఫ్టినెంట్ ఆకాష్ శర్మ నాయకత్వం వహించనుంది. 'చిన్నప్పటి నుంచి టీవీలో చూసిన పరేడ్‌లో ఈసారి నేను పాల్గొనడం సంతోషంగా ఉంది' అని శర్మ అంది. ఈ ముగ్గురు కాకుండా లెఫ్టినెంట్ డింపుల్ భాటి మోటార్ సైకిల్ విన్యాసాల దళంలో, మేజర్ మహిమ 'కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్' బృందాల నాయకత్వంలోపాల్గొననున్నారు. పశ్చిమ బెంగాల్ శకటం యునెస్కో గుర్తింపు పొందిన దుర్గా పూజను 'మానవత్వానికి అమూర్త వారసత్వ సంపదగా' అభివర్ణిస్తూ ముందుకు సాగనుంది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 'సకల సజీవిత్వాలను సమృద్ధి చేసే అమృత స్త్రీతత్వం' థీమ్‌తో శకటం నడపనుంది. కేంద్ర హోమ్ శాఖ అయితే ఆరు కేంద్ర బలగాలలో స్త్రీ పోరాట పటిమను ప్రదర్శించే శకటంను ఎంచుకుంది. కేరళ మహిళా సాక్షరత శకటాన్ని, కర్నాటక మహిళా స్వయం సమృద్ధి శకటాన్ని ఈ పరేడ్ దారుల్లో నడిపించనున్నాయి. ఈ వేడుకల్లో ప్రాంతాలకు తగ్గట్లుగా సాంప్రదాయాలు ప్రతిబింబించేలా 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల శకటాలతోపాటు మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రబల తీర్థం శకటాన్ని ప్రదర్శించారు. సంక్రాంతి పండగను ప్రతిబింబించేలా ఈ శకటాన్ని ఆకర్షణీయంగా రూపొందించారు. ముందు ఎద్దుల బండి, వెనుక సంక్రాంతి పండుగను చాటేలా అలంకరించారు. అలాగే గుజరాత్, అసోం, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల శకటాలు అక్కడున్న వారిని ఆకట్టుకున్నాయి. అయితే వీటిలో చాలా శకటాలు ఈసారి మహిళా శక్తికి ప్రాధాన్యం, ప్రాముఖ్యం ఇచ్చాయి. మూడు సైనిక దళాలు ఈసారి మహిళా కేంద్రిత శకటాలను నడిపాయి. టూరిజంలోనూ, సేంద్రియ వ్యవసాయంలోనూ స్త్రీల భాగస్వామ్యంలో వారి స్వయం సమృద్ధికి పాటుపడతాం అనే థీమ్ తో త్రిపుర శకటం ఉంది. పశ్చిమ బెంగాల్, కేరళ స్త్రీతత్వం థీమ్ తో శకటాలను నడపింది.

## బీఆర్ఎస్ అడుగులు... అక్కడ వరకేనా

విజయవాడ, జనవరి 27,సంక్రాంతి తర్వాత ఏపీలో నేతలు బీఆర్ఎస్ లో చేరేందుకు క్యూ కడతారు. అప్పుడు నాకంటే మీరు బిజీ అవుతారు'' ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ తో చేసిన కామెంట్స్ ఇవి. ఏపీ నుంచి ఎవరు బీఆర్ఎస్ లో చేరతారు? ఏ నేతలు చేరే అవకాశముంది? అధికార వైసీపీ నుంచా? ప్రతిపక్ష టీడీపీలో నుంచా? లేక అక్కడ కుదేలైపోయిన కాంగ్రెస్ నేతలా? అన్న లెక్కలు వేసుకుంటూ ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఉండిపోయారు. వచ్చిన వాళ్లకు కండువాలు కప్పేందుకు కూడా ఆయన అన్నీ రెడీ చేసి పెట్టుకున్నారు. కానీ బీఆర్ఎస్ లో చేరేందుకు ఇంత వరకూ ఎవరూ ముందుకు రాకపోవడంపై ఆ పార్టీ నేతల్లోనే ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్ లో ఇప్పటి వరకూ పట్టున్న నేతలు ఏపీ నుంచి ఎవరూ చేరలేదన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. చేరిన వారందరూ ప్రజల్లో పెద్దగా పట్టులేని వారేనని, కేవలం ఆర్థిక బలాన్ని చూసే వారిని బీఆర్ఎస్ లో చేర్చుకున్నారని అనేవారు లేకపోలేదు. మరో వైపు బీఆర్ఎస్ ఏపీలో జగన్ కు బి టీమ్ గా పనిచేస్తుందని కూడా విపక్షాలు విమర్శలు ప్రారంభించాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ లోకి కాపు సామాజికవర్గం నేతలను ఎక్కువగా కేసీఆర్ చేర్చుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ప్రతిపక్షాలు చేశాయి. అయితే ఇంతవరకూ బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూడా ఏపీలో ప్రారంభించలేదు. భవనాన్ని చూశారు తప్పించి దానిని ఫైనల్ చేయలేదంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 28వ తేదీన విశాఖకు ఇద్దరు ముఖ్యమంత్రులు రానున్నారు. శారదాపీఠంలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇద్దరూ వేర్వేరు సమయాల్లో వచ్చి వెళతారా? లేదా ఒకే సమయంలో వస్తారా? అన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఒకవేళ ఇద్దరు ముఖ్యమంత్రులు విశాఖలో భేటీ అయితే విపక్షాల ప్రచారం మరింత ఊపందుకునే అవకాశముంది. ఇద్దరు ముఖ్యమంత్రులు కలుసుకునే ఛాన్స్ లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ ఒకే సమయానికి వచ్చినా బహిరంగంగానే కార్యక్రమంలో పాల్గొని ఎవరి దారిన వారు వెళ్లిపోతారు తప్ప ఎలాంటి సమావేశం వారి మధ్య జరిగే అవకాశం లేదని చెబుతున్నారు మరోవైపు విశాఖలో బీఆర్ఎస్ సభ పెట్టాలని అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. తేదీ ఇంకా నిర్ణయం కాకపోయినప్పటికీ బహుశ మార్చిలో విశాఖలో బహిరంగ సభ ఉండే అవకాశముంది. వచ్చే నెలలో హైదరాబాద్, నాందేడ్ లో సభలు ఉన్నందున విశాఖ సభను మార్చి చివరి వారంలో జరిపే అవకాశముందని చెబుతున్నారు. ఆ సందర్భంగా కొందరు నేతలు పార్టీలో చేరే అవకాశముందంటున్నారు. కేసీఆర్ నేరుగా తనతో పరిచయమున్న నేతలతో మాట్లాడుతున్నారని, కొందరు పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆ నేతలు ఎవరన్నది గోప్యంగానే ఉంచుతున్నారు. విశాఖ కేసీఆర్ సభలో తప్పించి ఇప్పట్లో బీఆర్ఎస్ లో ఏపీ నుంచి ఎవరూ చేరరన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. అప్పటి వరకూ బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడుకు పెద్దగా పని ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## గోరంట్ల రేంజ్ అంతే మరి

రాజమండ్రి, జనవరి 27,టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జనసేన నేత మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ చుట్టు ఆసక్తికర రాజకీయం నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇద్దరూ రాజమండ్రి రూరల్ నుంచి పోటీ చేసిన ప్రత్యర్థులు. ప్రస్తుతం రెండు పార్టీల మధ్య పొత్తులు చిగురించ వచ్చనే చర్చ సాగుతోంది. ఆ పొత్తులు పొడుస్తాయో లేదో కానీ.. ఈ ఇద్దరు నేతలు ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే చర్చ అయితే ఉత్కంఠ రేపుతోంది. బుచ్చయ్య చౌదరి రాజమండ్రి సిటీ నుంచి నాలుగుసార్లు.. రాజమండ్రి రూరల్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. జనసేనతో పొత్తు ఉంటే రూరల్ సీటును విడిచిపెట్టి రాజానగరం వెళ్లాల్సి ఉంటుందని టీడీపీ పెద్దలు బుచ్చయ్య చౌదరికి చెప్పినట్టు తెలుస్తోంది. రాజానగరం టీడీపీ ఇంఛార్జ్ పదవికి మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ రాజీనామా చేయడంతో.. అక్కడ సీటు ఖాళీగా ఉంది. అక్కడ బుచ్చయ్య చౌదరి అయితే సరిపోతారని టీడీపీ పెద్దలు అనుకుంటున్నారట. అయితే ఈ ప్రతిపాదనకు గోరంట్ల ససేమిరా అన్నట్టు సమాచారం. వచ్చే ఎన్నికల్లో తనకు రాజమండ్రి రూరల్ లేదా రాజమండ్రి సిటీ టికెట్ కేటాయించాలని మొహమాటం లేకుండా చెప్పేశారట. ఇక గత ఎన్నికల్లో రాజమండ్రి రూరల్ నుంచి జనసేన టికెట్‌పై పోటీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్‌కు 35 వేల ఓట్లు వచ్చాయి. ఓడినా అప్పటి నుంచి ఇప్పటి వరకూ నియోజకవర్గంలో పనిచేసుకుంటున్నారు. కాపు సామాజికవర్గం నేత కావడంతో ఆయనపై పార్టీ ఆశలు పెట్టుకుంది. ఒకవేళ టీడీపీతో పొత్తు ఉంటే రూరల్ సీటును సైకిల్ పార్టీకి వదిలేయాల్సి వస్తుందనే చర్చ ఉంది. దాంతో దుర్గేష్‌ను రాజానగరం వెళ్లాలని జనసేన పెద్దలు చెప్పొచ్చనుకుంటున్నారు. ఈ ప్రతిపాదనకు దుర్గేష్ ఒప్పుకోవడం లేదట. గత ఎన్నికల్లో రాజమండ్రి రూరల్‌లో వైసిపి, జనసేన అభ్యర్థులు ఇద్దరు కాపు సామాజిక వర్గం వారే పోటీ చేశారు. కాపు ఓట్లు చీలిపోయాయి. వచ్చే ఎన్నికల్లో వైసీపీ బీసీ నేత చందన నాగేశ్వరరావును బరిలో దించుతుందని అనుకుంటున్నారు. అదే జరిగితే రూరల్‌లో జనసేన గెలుస్తుందనే లెక్కలేస్తున్నారు. పైగా రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజాతో దుర్గేష్ పోటీ పడటంవల్ల ఫలితం మరోలా రావొచ్చని చర్చ సాగుతోందట. మెగాస్టార్ చిరంజీవి కుటుంబంతో జక్కంపూడి కుటుంబానికి సన్నిహిత సంబంధం ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ గణాంకాలపై ప్రస్తుతం చర్చ సాగుతోంది. గోరంట్ల, కందుల ఇద్దరూ టీడీపీ, జనసేనలో కీలక నేతలు కావడంతో పొత్తుల సర్దుబాటులో సమీకరణాలు ఇబ్బందిగా మారతాయని అనుకుంటున్నారట. ఒకవేళ ఇద్దరూ రూరల్ సీటుకోసం పట్టుబడితే మొదటికే మోసం రావొచ్చని అనుకుంటున్నారట. అయితే తనకు రూరల్ కాకపోతే రాజమండ్రి సిటీ టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు గోరంట్ల. అక్కడ కూడా టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఉన్నారు. అది సాధ్యం కాకపోవచ్చు. దీంతో అధిష్ఠానం రాజానగరం వెళ్లాల్సిందే అని చెబితే బుచ్చయ్య చౌదరి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధ పడతారనే టాక్ నడుస్తోంది. గత ఎన్నికల్లోనూ వైసీపీ గాలిని తట్టుకుని పదివేలకుపైగా మెజారిటీ సాధించిన గోరంట్ల విషయంలో టీడీపీ ఏం చేస్తుందన్నదే ప్రశ్న. అలాగే జనసేన పెద్దలను దుర్గేష్ ఏ విధంగా ఒప్పిస్తారనేది చర్చే.

## వివేక హత్య కేసుకు ఫుల్ స్టాప్ పడేనా

కడప, జనవరి 27, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి సోదరుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి బాబాయ్, మాజీ ఎంపీ, మాజీ మంత్రి ఇలా ఏ రకంగా చూసుకున్నా వీవీఐపీల్లో ఒకరు వైఎస్ వివేకానందరెడ్డి. ఆయనను సొంత ఇంట్లో అదీ కూడా పులివెందులలో వైఎస్ కుటుంబీకులందరూ నివాసం ఉండే కాలనీలో దారుణంగా హత్య చేయడం.. ఆ కేసు విషయం ఇప్పటికీ తేలకపోవడం కాస్త విచిత్రమే. ఈ కేసులో ఎన్నో క్లూలు ఉన్నాయని సామాన్య ప్రజలు అనుకుంటూ ఉంటారు. కానీ సీబీఐ అధికారులు ఎందుకు తేల్చలేకపోతున్నారు ? ఈ కేసు రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపిస్తుంది ? రాజకీయ కారణాలతో నిందితుల్ని కాపాడే ప్రయత్నం జరిగితే చట్టం ఊరుకుంటుందా ?వైఎస్ వివేకానందరెడ్డి కేసు దాదాపుగా నాలుగేళు గడుస్తున్నా ఇప్పటికీ పజిల్ గానే ఉండిపోయింది. ఆయన హత్య ఓ సంచలనం. అసలు గుండెపోటు అని ప్రచారం చేశారు. పోస్టుమార్టానికి వెళ్లే వరకూ అదే చెప్పారు. ఆ తర్వాత పోస్టుమార్టానికి పంపిన తర్వాత దారుణ హత్య అని తేలింది. ఆ తర్వాత వివేకా రాసినట్లుగా చెబుతున్న ఓ లేఖ కూడా వెలుగులోకి వచ్చింది. వివేకా హత్యానంతరం జరిగిన పరిణామాలు అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాయి. వైఎస్ వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని మొదట ప్రచారం జరిగింది. ఆయన తెల్లవారు జామున అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యారు. కానీ ఆయనది గుండెపోటు అని ప్రచారం చేశారు. ఎవరికీ అనుమానం రానివ్వలేదు. హత్య ప్రాంతంలో ఉన్న వారు ఈ సమాచారం ఇచ్చారు. ఇలా దారుణమైన హత్యను గుండెపోటుగా ఎందుకు ప్రచారం చేశారు అనేది ఇప్పటికీ ఎవరికీ అర్థం కాని విషయం. గుండె పోటు అని ప్రచారం చేయడం మాత్రమే కాదు.. .. అలా నమ్మించడానికి సాక్ష్యాలను తుడిచేశారు. రక్తం మడుగు కడిగేశారు. మృతదేహానికి కట్లు కట్టారు. అంతే కాదు.. అసలు పోస్టు మార్టం అవసరం లేదని పోలీసులపై ఒత్తిడి తెచ్చారు. అంత్యక్రియలు చేసేయాలనుకున్నారు. వివేకా కుమార్తె సునీత పోస్టు మార్టం చేయాలని పట్టుబట్టడంతోనే పోస్టుమార్టం జరిగింది. ఆ తర్వాతే హత్య అనే విషయం బయటకు తెలిసింది. అప్పటి వరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన వారు కూడా హత్య అని చెప్పడం ప్రారంభించారు. సాధారణంగా సాక్ష్యాలు తుడిచేసేవారే ప్రధాన అనుమానితుడు అవుతారు. హత్యను హత్య కాదు అని చెప్పేందుకు.. ప్రయత్నించారు అంటేనే.. అక్కడేం జరిగిందో వారికి తెలుసని అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. సాధారణంగా పోలీసులు ఓ చిన్న క్లూ ఆధారంగానే మొత్తం కేసును బయట పెట్టేస్తారు. నిందితులు ఎక్కడ ఉన్నా పట్టేస్తారు. కానీ హై ప్రొఫైల్ కేసు అయిన వివేకా హత్య కేసులో నిందితుల్ని మాత్రం పట్టుకోవడానికి సీబీఐకి చాలా కాలం పట్టింది. ఇప్పుడు ఈ కేసులో అనుమానితుడిగా కడప ఎంపీ అవినాష్ రెడ్డికి నోటీసులు ఇవ్వడంతో తదుపరి ఏం జరగబోతోందన్నది చర్చనీయాంశంగా మారింది. వివేకా హత్య జరిగిన రోజున వైఎస్ అవినాష్ రెడ్డి నేతృత్వంలోనే గుండెపోటు అని ప్రచారం చేశారని సీబీఐ గతంలో ఆధారాలు సేకరించింది. అప్పట్లో ఉన్న పోలీసులు ఇచ్చిన వాంగ్మూలం కూడా అలాగే ఉంది. అక్కడి మీడియా ప్రతినిధులు కూడా గుండెపోటు అని చెప్పారనే సీబీఐకి చెప్పారు. అలాగే అవినాష్ రెడ్డి నేతృత్వంలోనే సాక్ష్యాలను తుడిచేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగానే అవినాష్ రెడ్డిని అనుమానితుడిగా సీబీఐ పరిగణిస్తున్నట్లుగా భావిస్తున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు ఏ మలుపు తిరిగినా రాజకీయ సంచలనం ఖాయమని అనుకోవచ్చు. ఎందుకంటే ఈ హత్య రాజకీయ కోణంలోనే జరిగిందన్న అనుమానాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ కేసు విషయంలో వైఎస్ కుటుంబసభ్యుల్లోనూ విభేదాలున్నాయన్న ప్రచారం జరుగుతోంది. కారణం ఏదైనా వివేకా హత్య కేసు ముందు ముందు కీలక పరిణామాలకు వేదికయ్యే అవకాశం ఉంది.

## రాజధానులపై ఇంకా పిటీషన్లు


ఒంగోలు, జనవరి 27, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అంశంపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. శివరామకృష్ణ కమిటీ సిఫార్సులు అమలు చేయాలంటూ పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ మేరకు ప్రకాశం జిల్లాకు చెందిన మస్తాన్ వలీ అనే వ్యక్తి సుప్రీం ధర్మాసనంలో పిటిషన్ వేశారు. కాగా ఇప్పటికే అమరావతి రాజధాని అంశంపై హైకోర్టు తీర్పుపై ఏపీ ప్రభుత్వం, రైతులు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నెల 31న అమరావతి రాజధాని కేసు విచారణ జరగనుంది. అమరావతి రాజధానిపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై ప్రతివాదులకు ఇటీవలే సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 31వ తేదీలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని నోటీసులు పంపింది. ప్రతివాదులైన రైతులు, వివిధ పార్టీల నేతలు, మంత్రులు పలువురు అధికారులు మొత్తం 261 మందికి ఈ నోటీసులు జారీ అయ్యాయి. అమరావతిపై హైకోర్టు తీర్పు పట్ల స్టే విధించాలని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. గతంలో అమరావతి నిర్మాణాల కాల పరిమితిపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. అమరావతే రాజధాని అంటూ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుపై స్టే నిరాకరించింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగించాలని.. రాజధాని నగరాన్ని, రాజధాని ప్రాంతాన్ని ఆరు నెలల్లో నిర్మించి, అభివృద్ధి చేయాలని ఆదేశిస్తూ.. ఏపీ హైకోర్టు గతేడాది మార్చిలో తీర్పు ఇచ్చింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. ప్రభుత్వ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు ఇచ్చిన తీర్పులోని పలు అంశాలపై స్టే విధించింది. రాజధాని ఫలానా ప్రాంతంలోనే ఉండాలని ఆదేశించే అధికారం న్యాయస్థానానికి లేదని.. అది ప్రభుత్వ పరిధిలోని అంశమని స్పష్టం చేసింది. ఇలాంటి వ్యవహారాల్లో కూడా కోర్టులు జోక్యం చేసుకోవడం సమంజసం కాదంది. జనవరి 31న అన్ని అంశాలను విచారిస్తామని స్పష్టం చేసింది. తాజాగా శివరామకృష్ణన్ కమిటీ నివేదికలను అమలు చేయాలంటూ.., పిటిషన్ దాఖలు కావడం ఆసక్తికరంగా మారింది. శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టును అమలు చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం వాదిస్తోంది. అమలు చేశామని.. రాష్ట్రం మధ్యలో రాజధాని ఉండాలని సూచించిందని అప్పటి ప్రభుత్వ చెబుతోంది. అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలని సూచించిందని అంటున్నారు. ఇప్పుడు ఈ పిటిషన్ ను సుప్రీంకోర్టు విచారణకు పరిగణనలోకి తీసుకుంటే.. ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది.

## మల్లాదికి సొంత పార్టీ నుంచే ఇబ్బందే

విజయవాడ, జనవరి 27, బెజవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు మల్లాది విష్ణు తీరుపై సొంత పార్టీ నేతలే అసహనంతో ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. నియోజకవర్గ స్దాయిలో పార్టీని పూర్తిగా తన కంట్రోల్ లో పెట్టుకున్న మల్లాది విష్ణు, తోటి పార్టీ నాయకులను కూడా దగ్గరకు రానీయటం లేదని అంటున్నారు. శాసనసభ్యుడిగా ఉన్న మల్లాది విష్ణుకు అదనంగా ప్రణాళికా సంఘం బాధ్యతలు కూడా అప్పగించారు. దీంతో పార్టీ నేతలకు మల్లాది విష్ణు టచ్ లో ఉండటం లేదని చెబుతున్నారు. మరో వైపున మల్లాది విష్ణు తన తోటి నాయకులను సైతం నమ్మరనే ప్రచారం ఉంది. రాజకీయంగా ఎప్పుడు ఎలాంటి పరిస్దితుల్లో పెద్ద వారయిపోతారో, ఎవరికీ తెలియదు, అలాంటి పరిస్దితులు తన నియోజకవర్గంలో రాకూడదనే ఉద్దేశంతో మల్లాది విష్ణు ఉంటారని, అందుకే ఆయన ఇతర నేతలను కనీసం ప్రోత్సహించరని చెబుతుంటారు. నియోజవకర్గంలో తనకు తెలియకుండా ఏం జరిగినా మల్లాది విష్ణు సహించరనే ప్రచారం కూడా లేకపోలేదు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తరువాత ఆయనకు అత్యంత సన్నహితంగా మెలిగే వారు డివిజన్ కార్పొరేటర్లు, అలాంటిది కార్పొరేటర్లను సైతం ఎమ్మెల్యే మల్లాది విష్ణు దూరం పెడతారని పార్టీ నేతలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఆఖరికి కార్పొరేషన్ కు చెందిన వ్యవహరాల్లో సైతం కార్పొరేటర్లకు ప్రాధాన్యత లేకుండా అన్నింటిలో తనను మాత్రమే సంప్రదించాలంటూ ఎమ్మెల్యే అధికారులను ఆదేశాలు ఇవ్వటంలో ఎవరికి ఏం చేయాలో పాలుపోని పరిస్దితులు నెలకొన్నాయి. అంతే కాదు నియోజకవర్గ స్దాయిలో చివరకు బిల్డింగ్ ప్లాన్ ను సైతం ఆమోదించాలన్నా, అధికారులు నేరుగా ఎమ్మెల్యేనే సంప్రదించాల్సిన పరిస్థితి. దీంతో కార్పొరేటర్లకు ఏ మాత్రం అధికారం లేకుండాపోయింది. ఈ వ్యవహారంపై నియోజకవర్గం పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు గుర్రుగా ఉన్నారని చెబుతున్నారు. అంతే కాదు డివిజన్ లో చిన్నపాటి రోడ్డు నిర్మాణం చేయాలన్నా, వీధి దీపాలు వెలిగించాలన్నా కార్పొరేటర్ ప్రమేయం లేకుండా నేరుగా అధికారులు, సిబ్బంది తనకు మాత్రమే సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే శాసించారని సమాచారం. దీంతో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మింగుడుపడని అంశంగా మారింది. కేవలం ప్రజాప్రతినిధులు మాత్రమే కాదు, అధికారులు కూడా ఎమ్మెల్యే వైఖరితో తలలు పట్టుకుంటున్నారని అంటున్నారు. ఆదాయ వ్యవహారాలన్నింటిని తనకు మాత్రమే వివరించాలంటూ ఎమ్మెల్యే ఇటీవల ఆదేశాలు ఇచ్చారంట

. దీంతో అధికారులు సైతం ఆయన తీరు పై రకరకాలుగా చర్చించుకుంటున్నారు. లేదంటే తన నియోజకవర్గ పరిధి నుంచి ఆ అధికారిని సాగనంపేందుకు అవసరం అయిన అన్ని ప్రయత్నాలను ఎమ్మెల్యే చేస్తారని, చివరకు బదిలీ పేరుతో వేధింపులకు గురికావాల్సి వస్తుందని, అధికారులు ఉన్నత స్థాయి అధికారులు వద్ద వాపోతున్నారని ప్రచారం ఉంది. మల్లాది విష్ణు, కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా మెలిగిన వ్యక్తి. వైఎస్ మరణం తరువాత ఆయన కుమారుడు జగన్ వెంట వచ్చిన వ్యక్తుల్లో మల్లాది విష్ణు కీలకంగా వ్యవహరించారు. దీంతో మల్లాదికి జగన్ వద్ద మంచి గుర్తింపు ఉంది. అదే గుర్తింపుతో ఇప్పుడు అధికారం చెలాయించటం, ఏకపక్షంగా వ్యవహరించటం, అధికారులు, ప్రజా ప్రతినిధులను సైతం విష్ణు పట్టించుకోకుండా, వారిని పక్కన పెట్టి అన్నీ తానే…తాను మాత్రమే అన్నట్లుగా నియోజకవర్గంలో చక్రం తిప్పుటంతో పార్టీ నేతల్లో అసంతృప్తి చాప కింద నీరులా ఉందనే ప్రచారం సొంత పార్టీలోనే కొనసాగుతుంది.

## పవన్ వర్సెస్ బైరెడ్డి...



కర్నూలు, జనవరి 27, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై బీజేపీ సీనియర్ నేత, రాయలసీమ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. తనను పవన్ ముసలోడు అన్నారని.. తాను కొండారెడ్డి బురుజు వద్ద పవన్ తో కుస్తీకి నేను రెడీ అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సవాల్ విసిరారు. కర్నూలులో మీడియాతో మాట్లాడిన ఆయన రాయలసీమ ఉద్యమకారులను పవన్ అవమానించారన్నారు. సీమ సెంటిమెంట్ పవన్ కు ఏం తెలుసు అని అన్నారు. తెలంగాణ విడిపోయి, సీమను రెండుగా చేయాలని చూస్తే.. ఇబ్బంది పడతావన్నారు. పవన్ సినిమాలు తీసుకుంటూ నోరెత్తలేదని.. ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారు. పవన్ కళ్యాన్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో కొత్తగా వినిపిస్తున్న విభజన వాదంపై సీరియస్ కామెంట్స్ చేశారు. రాయలసీమ రాష్ట్రం ఇచ్చేయాలంటూ బైరెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా పవన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏపీలో వేర్పాటు వాద రాజకీయాలు చేస్తే తనలాంటి తీవ్రవాదిని మరోసారి చూడబోరన్నారు. పబ్లిక్ పాలసీని తెలియని మీరు రాష్ట్రాలు విడదీస్తానంటే తోలుతీసి కూర్చోబెడతానన్నారు. తమాషాలుగా ఉందా ఒక్కొక్కరికీ అన్నారు. సన్నాసులతో విసిగిపోయామన్నారు. మా నేలా అంటున్నారని, ఇది మా దేశం కాదా అన్నారు. రాయలసీమ గురించి మాట్లాడుతున్నారని, అక్కడి నుంచి ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చారని, కర్నూలు నుంచి రాజధాని పోతుంటే ఎందుకు కాపాడుకోలేకపోయారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర రాష్ట్రం కోరుతున్న వారికి వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం ఇతర ప్రాంతాల వారు చనిపోయిన విషయం తెలుసా అని పవన్ ప్రశ్నించారు. బైరెడ్డి ప్రస్తావన తీసుకు వచ్చి .. పవన్ విమర్శలు చేయడంతో ఆయన స్పందించారు. బైరెడ్డి గతంలో రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీ పెట్టి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. అయితే ఎన్నికల్లో పెద్దగా ఓట్లు రాకపోవడంతో పార్టీని మూసేశారు. తర్వాత పలు పార్టీల్లో చేరారు. ఇప్పుడు బీజేపీలో ఉన్నారు. ఇటీవలి కాలంలో బీజేపీ కార్యక్రమాల్లో పెద్దగా పాల్గొనకపోయినా... రాయలసీమ ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. ప్రభుత్వం రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తోందని అంటున్నారు. ఇటీవల కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డును ఏపీ ప్రభుత్వం విశాఖలో పెట్టాలని నిర్ణయించడంపై బైరెడ్డి మండి పడుతున్నారు. కృష్ణాబోర్డును కర్నూలులో పెట్టాలని రాయలసీమ పరిరక్షణ సమితి పేరుతో ధర్నాలు చేస్తున్నారు. పోరాటం చేస్తున్నారు. బీజేపీ కార్యక్రమాల్లో పెద్దగా పాల్గొనని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రాయలసీమ హక్కుల కోసం మాత్రం ప్రత్యేకంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రత్యేక రాయలసీమ వాదం వద్దంటూ పవన్ కల్యాణ్ చేసిన సీరియస్ కామెంట్స్ పై ఆయన ఫైరయ్యారు. వీరిద్దరి మధ్య వివాదం ఏ స్థాయికి వెళ్తుందో వేచి చూడాల్సిందే.

# వల్లభనేనికి దబిడి...దిబిడేనా

విజయవాడ, జనవరి 27, కృష్ణా జిల్లా గన్నవరంలో టీడీపీ వర్సెస్ టీడీపీ అన్నట్లుగా పరిస్థితి ఉంది. గత ఎన్నికల్లో టీడీపీ టికెట్ పై గెలిచిన శాసనసభ్యుడు వల్లభనేని వంశీ మోహన్, ఆ తరువాత వైసీపీకి దగ్గరయ్యారు. వైసీపీకి దగ్గర అవటాన్ని టీడీపీ పెద్దగా పట్టించుకోకపోయినప్పటికీ, వల్లభనేని వంశీ మాజీ మంత్రి కొడాలి నానితో కలిసి టీడీపీపై విమర్శలు చేయటంతో వల్లభనేని వంశీ టీడీపీకి పూర్తిగా టార్గెట్ అయ్యారు. రాజకీయాల్లో పార్టీలు మారటం, అధికారంలో ఉన్న పార్టీకి దగ్గరగా వెళ్ళాలనుకోవటం కామన్ గా జరిగే విషయాలే. అయితే రాజకీయాల కోసం గెలిచిన పార్టీని విమర్శించటం, ఆ పైన నారా చంద్రబాబు నాయుడు, లోకేశ్ ,భువనేశ్వరి లను టార్గెట్ చేసి అసభ్యంగా కామెంట్స్ చేయటం, అసెంబ్లీ సాక్షిగా జరిగిన ఘటన తరువాత, చంద్రబాబు కన్నీరు పెట్టుకోవటం వంటి విషయాల్లో కొడాలి నానితో పాటుగా వంశీ పాత్ర కూడా ఉందనే ఆరోపణలతో టీడీపీ శ్రేణులు వంశీని పూర్తిగా వ్యతిరేకించాయి. అయితే అసెంబ్లీ ఘటన తరువాత వంశీ నారా భువనేశ్వరికి బహిరంగంగా క్షమాపణలు కూడా చెప్పారు. అయినా టీడీపీ నేతలు మాత్రం వంశీని ఇంకా టార్గెట్ చేస్తూనే ఉన్నారు. వంశీ వైసీపీకి దగ్గర అయినప్పటి నుండి ఆయనతో పాటు ఉన్న టీడీపీ నియోజకవర్గ నేతలు నారా ఫ్యామిలీపై కామెంట్స్ తో తిరిగి టీడీపీకి వచ్చేశారు. వంశీపై టీడీపీ నేతలు గుర్రుగానే ఉన్నారు. టీడీపీ నేతలు వంశీ వర్గం...టీడీపీ వర్గంగా విడిపోయి పార్టీ క్యాడర్ ను ఇంకా గందరగోళ పరిచే పరిస్థితుల్లోనే ఉన్నారు.ప్రతిపక్ష పార్టీలో గ్రూపు తగాదాలు అంటే అంతగా పట్టించుకోని పరిస్థితి ఉంది. అయితే అధికార పార్టీలో గ్రూపులు మాత్రం హాట్ టాపిక్ కావటం కామన్. అందులోనూ గన్నవరం వంటి పొలిటిక్ హీట్ ఉన్న నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దగ్గర కావటంతో, అప్పటికే గ్రూపులుగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపుల సంఖ్య పెరిగిందనే చెప్పాలి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనధికార శాసనసభ్యుడిగా కొనసాగుతున్న వల్లభనేని వంశీ ప్రస్తుతం జగన్ కు సన్నిహితంగా ఉంటున్నారు. దీంతో తిరిగి ఆయనకే మరలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సీటు ఇస్తారనే ప్రచారం జరుగుతుంది. అంతే కాదు గతంలో జగన్ తో ప్రత్యేకంగా సమావేశం అయిన వల్లభనేని వంశీ గన్నవరం సీటు తిరిగి తనకే అంటూ ప్రచారం చేసుకున్నారు. దీనిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని గన్నవరం నేతలు ఫైర్ అయ్యారు. గన్నవరం నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలున్నాయి. దీంతో పార్టీ నేతలకు మె?దటి నుంచి తలనొప్పులుగానే మారాయి. నేతల మధ్య విభేదాలను సర్దిపుచ్చేందుకు పార్టీ నేతలు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవటంతో , అదే సమయంలో టీడీపీ నుంచి శాసనసభ్యుడిగా ఉన్న వల్లభనేని వంశీ వైసీపీ నేతలకు టచ్ లోకి వెళ్ళటం, మాజీ మంత్రి కొడాలి నానితో ఉన్న స్నేహం తోడు కావటంతో వంశీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. వంశీ రాకతో పార్టీలో విభేదాలకు చెక్ పడుతుందని పార్టీలోని పెద్దలు భావించారు. అయితే అదే సమయంలో వంశీ రాకను వ్యతిరేకిస్తూ వైసీపీకి ఇంచార్జ్ గా ఉన్న దుట్టా రామచంద్రరావు, కోపరేటివ్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరావు నిరసన తెలిపారు. పార్టీని మొదటి నుంచి వెంటపెట్టుకొని ఉంటున్న దుట్టాను కాదని వంశీకి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వటంపై అప్పటి వరకు వ్యతిరేక వర్గంగా ఉన్న గ్రూపులన్నీ వంశీని కేంద్రంగా చేసుకొని ఏకం కావటం విశేషం.గన్నవరం ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీకి రెండు వైపుల నుంచి పోటీ తప్పటం లేదు .వచ్చే ఎన్నికల్లో వంశీని ఎట్టి పరిస్థితుల్లో ఓడించాలని, టీడీపీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఇక అదే సమయంలో వైసీపీకిలో వంశీ రాకను వ్యతిరేకిస్తున్న వర్గం కూడా వంశీని టార్గెట్ గా చేసుకొని పావులు కదుపుతున్నారు. దీంతో గన్నవరంలోని రెండు ప్రధాన రాజకీయ పార్టీలకు వంశీనే టార్గెట్ అయ్యారనే ప్రచారం జరుగుతుంది.

# ఏపీ మంత్రులు..ఎందుకలా...

## ఉగాది నుంచి రాజధాని మార్పు సాధ్యమేనా

విజయవాడ, జనవరి 27,ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశాన్ని ప్రభుత్వాన్ని ఏపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు లైవ్‌లో ఉంచడానికే ప్రయత్నిస్తోంది. సుప్రీంకోర్టులో ఉన్నప్పటికీ మంత్రులు సబ్ జ్యూడిస్ అవుతుందన్న భయం కూడా లేకుండా ఉగాది నుంచి రాజధాని తరలిస్తామని ప్రకటనలు చేస్తున్నారు. నిజానికి కోర్టు తీర్పు అనుకూలంగా వస్తే ఏప్రిల్ వరకూ అవసరం లేదు. తర్వాతి రోజే తరలించుకోవచ్చు. కానీ కోర్టు తీర్పు అనుకూలంగా రాకపోయినా.. విచారణ పూర్తి కాకపోయినా తరలించడం సాధ్యం కాదు. ఆ విషయం మంత్రులకూ తెలుసు. మరి అయినా ఎందుకు తరలింపు ప్రకటనలు చేస్తున్నారు ? రాజధాని అంశాన్ని లైవ్ లో ఉంచడానికా ? ప్రజల్లో గందరగోళం ఏర్పర్చే రాజకీయ వ్యూహమా అమరావతి రాజధాని కోసం రైతుల వద్ద తీసుకున్న భూములు, వారితో చేసుకున్న చట్టబద్ధమైన ఒప్పందాలను ఉల్లంఘించి రాజధానిని తరలించడం సాధ్యం కాదని హైకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. దీనిపై చట్టాలు కూడా చేసే అధికారం లేదని రిట్ ఆఫ్ మాండమస్ విధించింది. ఈ అంశంలో సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. సీఆర్డీఏ చట్టం ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మాత్రమే స్టే ఇచ్చారు. కానీ రిట్ ఆఫ్ మాండమస్ పై మాత్రం ఎలాంటి స్టే ఇవ్వలేదు. ఇప్పుడు ప్రతివాదంలదరికీ నోటీసులు జారీ చేశారు. 261 మంది ప్రతివాదులు అఫిడవిట్లు దాఖలు చేస్తారు. వారి వాదనలు సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంటుంది. 31వ తేదీన విచారణ జరగనుంది. ఆ రోజున సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ఒప్పించి... రాజధాని తరలింపు వద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశంపైనా అంశంపైనా స్టే తెచ్చుకుని.. తరలింపు కోసం సుప్రీంకోర్టు అనుమతి తీసుకుంటే ఏ సమస్యా లేకుండా తరలించుకోవచ్చు. లేకపోతే సాధ్యం కాదు. రాజధాని అనే విషయంలో రైతులు స్టేక్ హోల్డర్లు కాకపోతే అసలు వివాదం అయ్యేది కాదు. రాజధాని కోసం వారు భూముల్ని ఇచ్చారు. భూముల్ని ఇచ్చినందుకు వారికి కల్పిస్తామన్న ప్రయోజనాలు .. ఇస్తామన్న ప్లాట్లు.. భవిష్యత్‌పై నమ్మకం కల్పించాల్సి ఉంది. అలా కల్పించకపోతే చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. ఈ రైతుల దగ్గర గతంలో ప్రభుత్వం భూసేకరణ చేసి ఉన్నాసమస్య ఉండేది కాదు. రైతులందరికీ నష్టపరిహారం చెల్లించేసి.. రాజధానిని తరలించేవారు. కానీ భూసమీకరణ చేశారు. అంటే రైతులకు రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. అభివృద్ధి ఫలాల్ని అందిస్తామన్నారు. ఇప్పుడు రాజధాని తరలిస్తే రైతులు అన్యాయమైపోతారు. ఇలా తమను సుప్రీంకోర్టు అన్యాయం చేస్తుందని రైతులు కూడా అనుకోవడం లేదు. అందుకే రాజధాని తరలించాలంటే ముందుగా రైతులకు న్యాయం చేయాల్సి ఉంటుంది. కానీ ఇది కూడా అంత తేలికగా జరగే విషయం కాదనేది నిపుణుల మాట. మంత్రి గుడివాడ అమర్నాథ్ .. మరో మంత్రి బొత్స సత్యనారాయణ ఉగాదికి ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖకు వస్తుందని చెబుతున్నారు. శాఖల తరలింపు కూడా ఉంటుందని అంటున్నారు. విద్యాశాఖ కార్యాలయం అందరి కంటే ముందే విశాఖకు వస్తుందని.. విద్యా సంవత్సరం ప్రారంభానికి ఉద్యోగులంతా తమ పిల్లలను విశాఖ స్కూళ్లలో చేర్పించుకునేలా చూస్తారని అంటున్నారు. అయితే అదే సమయంలో.. రాజ్యాంగంలో రాజధాని అన్న ప్రస్తావనే లేదని.. సీఎం ఎక్కడి నుంచి పరిపాలిస్తే అదే రాజధాని అనే కోణంలో సీఎం జగన్ విశాఖ వెళ్లి పరిపాలిస్తారని అంటున్నారు. అప్పుడు ఇది అధికారిక తరలింపు కాదు. అది మరో వివాదం అవుతుంది. ఎలా చూసినా రాజధాని విషయంలో వైఎస్ఆర్‌సీపీ నేతల ప్రకటనలు.. పూర్తి స్థాయి గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. పూర్తి క్లారిటీగా ఏ పనీ చేయలేకపోతున్నారు. ఇంత అర్జంట్‌గా ఇలా ఎందుకు తరలించాలనుకుంటున్నారో కూడా స్పష్టత లేదు. అన్ని రకాల న్యాయపరమైన చిక్కులు తొలగిపోయేలా చేసుకునే వెళ్లవచ్చు కదా అన్న వాదన వినిపిస్తుంది. కానీ ఏపీ ప్రభుత్వ నిర్ణయాలను అంచనా వేయడం చాలా కష్టం

# ఎవరికి ఎవరు.....

## బీజేపీ వర్సెస్ జనసేన

రాజమండ్రి, జనవరి 27, ఎవరిదో ఎవరికి పొత్తు అవసరం. భవిష్యత్ రాజకీయాల కోసం పొత్తులు అవసరమా? లేకపోతే ఒకేఒక్కసారికోసం అలయన్స్ లు పెట్టుకుంటారా? ఏ పార్టీ అయినా రాష్ట్రంలో బలమైన పార్టీగా ఎదగడం కోసమే ఏ పార్టీ అయినా ప్రయత్నిస్తుంది. చిన్న పార్టీ మొదలు కొని జాతీయపార్టీలన్నీ ఇలానే ఆలోచిస్తాయి. జేడీఎస్ తనకు పట్టున్న కొద్ది ప్రాంతంలోనైనా ఒంటరిగా పోటీ చేసి ముఖ్యమంత్రి స్థానం అందుకోగలిగింది. పశ్చిమ బెంగాల్ లోనూ మమత బెనర్జీ కష్టపడి, ఎన్నో ఏళ్లు ఎదురు చూసిన తర్వాత కాని తృణమూల్ కాంగ్రెస్ కు విజయం దక్కలేదు. అంతెందుకు ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ ఒంటరిగానే పొరుగున ఉన్న తెలంగాణలో తొలిసారి విజయాన్ని సొంతం చేసుకుంది.కానీ ఆంధ్రప్రదేశ్ లో జనసేన పరిస్థితి ఎటూ అర్థం కాకుండా ఉంది. 2019 ఎన్నికల ఫలితాలు రాగానే వెంటనే పొత్తుకోసం ఢిల్లీకి పరుగులు పెట్టిందెవరు? ఎన్నికలు పూర్తయిన వెంటనే నాడు బీజేపీతో ఎవరు పొత్తు పెట్టుకోమని చెప్పారు? ఎవరూ అడగకుండానే జనసేన బీజేపీతో పొత్తు కుదుర్చుకుంది. ఏపీలో జనసేన అవసరం తనకూ ఉంది కాబట్టి పవన్ కల్యాణ్ తో కమలం పార్టీ స్నేహహస్తం అందించింది. నిజానికి ఏపీలో బీజేపీకి పెద్దగా పొత్తుల అవసరం లేదు. పెట్టుకుంటే టీడీపీ, వైసీపీలతో పొత్తుకుంటే ఎంతో కొంత రాజకీయంగా లబ్ది పొందే వీలుంది. కొన్ని సీట్లు తమ ఖాతాలో వేసుకోవచ్చు. కానీ జనసేనతో పొత్తు పెట్టుకోవడమంటే సొంతంగా ఎదగాలనే నాడు కేంద్ర నాయకత్వం జనసేనతో పొత్తుకు అంగీకరించింది.బీజేపీ ఎప్పుడూ అంతే. సొంతంగా ఎదగాలని చూస్తుంది. తెలంగాణ, ఒడిశా వంటి రాష్ట్రాల్లో ఏమీ లేని చోట నుంచి ఏదో కొంత బలాన్ని సంపాదించుకున్నారు. అక్కడ అధికార పార్టీకి తామే ప్రత్యామ్నాయం అని చెప్పుకోగలుగుతున్నారు. రేపు ఎన్నికల్లో తెలంగాణలో ??బీజేపీకి వచ్చే స్థానాలు ఎన్ని అని లెక్కలు వేసుకునేకంటే ఇప్పుడు మాత్రం అధికార టీఆర్ఎస్ ను బలంగా ఢీకొంటుంది బీజేపీయేనే. దానిని ఎవరూ కాదనలేరు. కాంగ్రెస్ ను వెనక్కునెట్టి బీజేపీ ముందుకు రావడం వెనక ప్రజల్లో నమ్మకం కలిగించడమే. ఏపీలోనూ అంతే. ఇప్పుడు కాకపోయినా.. ఎప్పుడో ఒకప్పుడు ఏపీలోనూ బీజేపీని ప్రత్యామ్నాయ శక్తిగా మార్చాలన్నది కేంద్ర నాయకత్వం భావన. తెలంగాణలో సక్సెస్ అయితే వెంటనే మిషన్ ను ఏపీలో ప్రారంభిస్తారు.అయితే పవన్ కల్యాణ్ కు మాత్రం అలాంటి ఆలోచన లేనట్లే కనిపిస్తుంది. ఎందుకంటే ఇప్పుడు టీడీపీతో పొత్తు పెట్టుకుంటే అధికారంలోకి వచ్చినట్లు కాదు. కేవలం వైసీపీని ఓడించేందుకు ఉపయోగపడితే పడొచ్చు. ఆయనంతట ఆయన అధికారంలోకి రావాలంటే టీడీపీతో పొత్తు ప్రమాదకరమని తెలిసినా ఆయన మొండిగా ముందుకు పోతుంది జగన్ పై ఉన్న కోపమే. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు పనిచేయవు. అలాగే ఎవరూ శాశ్వతంగా శత్రువులుండరు. తడవ తడవకీ స్టాండ్ మారుస్తుంటే పవన్ రాజకీయంగా జనంలో నమ్మకం కోల్పోయే అవకాశముంది. టీడీపీతో పొత్తు పెట్టుకుని ఈసారి గెలవొచ్చు. తన పార్టీలో పది మందికి మంత్రి పదవులు ఇప్పించుకోవచ్చు. అంత మాత్రాన జనసేన క్షేత్రస్థాయిలో ఎదిగినట్లు కాదు. కష్టపడి... పార్టీని బలోపేతం చేసి ఎదురు చూస్తే ఎప్పటికైనా ఏపీలో పవన్ తన అనుకున్న గోల్ ను చేరుకోగలరు. ఇలా ఐదేళ్లకొకసారి పార్టీలను తరచూ మారుస్తూ ప్రజల ముందుకు వెళితే పెద్దగా వర్కవుట్ కాదు.

# ఆలయ దుకాణ సముదాయంలో అగ్ని ప్రమాదం

ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవాలయం దుకాణ సముదాయంలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు గంటలకు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఆలయ ప్రాంగణంలోని బొమ్మల దుకాణంలో విద్యుత్తు షార్ట్సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. వచ్చే నెల అయిదో తేదీ నుంచి తిరునాళ్ల జరగనున్న నేపథ్యంలో వ్యాపారులు పెద్ద ఎత్తున సామగ్రి కొనుగోలు చేసి నిల్వ చేశారు. ప్రస్తుతం జరిగిన ప్రమాదంలో ఒక్కో దుకాణంలో రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత వ్యాపారులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే జగ్గయ్యపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటల్ని అదుపు చేశారు. మొత్తం 19 దుకాణాల్లో సుమారుగా రూ.50 లక్షల మేరకు ఆస్తి నష్ట జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సర్పంచి వేల్పుల పద్మకుమారి, దేవస్థానం అధికారులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున వచ్చి మంటల్ని ఆర్పేందుకు సహకారం అందించారు.

# ఆదాని స్కాంపై స్పందించాలి

విజయవాడ ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్స్ ఫోరమ్ అధ్యక్షులు నేతి మహేశ్వరరావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు, ఆదాని గ్రూప్ స్కాం పై హిండెన్ బర్గ్ నివేదిక, పేపర్ లో వార్తల ఆధారంగా తయారు చేసిన నివేదిక పై ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రపంచంలో ఎక్కడైతే ఆర్థిక నేరాలు, ఆర్థిక అంశాల్లో స్కామ్లు పై హిండెన్ బర్గ్ సంస్థ దర్యాప్తు చేస్తుంది. ఆదాని గ్రూప్ ఇచ్చిన డేటా లో షేర్ మార్కెట్,బ్యాంకులు,బినామీ కంపెనీల ఏ విధంగా మనిపులేట్ చేశారో వివరాలు ఉన్నాయి. ఆ నివేదికపై 86 ప్రశ్నలు లేవనెత్తారు వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆదాని కంపెనీకి ఉంది. దీనిపై దర్యాప్తు చేసిన పాత్రికేయులు చాలా మంది అనుమానాస్పద రీతిలో చనిపోయారు. 2003-04 వరకు వినోద్ ఆదాని సోదరులు డైరెక్టర్లు గా ఉన్న వారికి ఆర్థిక నేరాలతో సంబంధాలు ఉన్నాయని అయన అన్నారు.స్టాక్ మార్కెట్లను బయట దేశాల నుంచి పెట్టుబడులు పెట్టడం ద్వారా షేర్ మార్కెట్లను మార్పులు చేసుకున్నారు. సెబీ నిబంధనల ప్రకారం ప్రోమోటర్లకు 70 శాతం కన్నా ఎక్కువ ఉండకూడదు. కానీ బయట దేశాల నుంచి బినామీ కంపెనీల ద్వారా పెట్టుబడులు పెట్టి షేర్లకు కృత్రిమ ధరలు పెంచారు. ప్రభుత్వానికి తెలిసినా మిన్నకుండి పోయారు అంటే ప్రభుత్వ సహకారం ఆదానీకి పూర్తిగా ఉంది. 12 లక్షల కోట్ల బ్యాంకులు రుణాలు మాఫీ కూడా స్కాం లో భాగమేనని అన్నారు.కార్పొరేట్ సంస్థల్లో ఆదాని కంపెనీలు పారదర్శకంగా ఉంటుంది అంటే అనుభవం లేని ఛార్టర్డ్ అకౌంటెంట్ లతో నివేదికలు ఇప్పించారు. ఆదాని పవర్పై అంతర్జాతీయ చార్టర్డ్ అకౌంట్ కంపెనీ ఇచ్చిన నివేదికలో అనేక లోపాలు చూపారు. అంతర్జాతీయంగా కోల్ స్కాం, పవర్, ఇతర స్కాం ల పై తయారు చేసిన నివేదికలో క్లుప్తంగా పొందుపరిచారు. ఎవరైతే ఈ స్కాములపై మాట్లాడారో వారిని అరెస్టులు చేశారు, చేయించారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేశ సార్వభౌమత్వానికి మచ్చ. ఇన్ని స్కాం లు జరుగుతుంటే ఈడీ కి తెలియదా,

అన్ని రేటింగ్ సంస్థలు రుణాలు ఇవ్వొద్దని చెప్పినా, బ్యాంకులు ఎందుకు రుణాలు ఇస్తున్నాయి. ప్రభుత్వం చెప్పే మాటలకు చేస్తున్న అవినీతికి పొంతన లేదని అన్నారు.అవినీతి బయట పడకుండా జాతీయ పతాకాన్ని అడ్డు పెట్టుకుని స్కాం బయట పెట్టిన విదేశీ సంస్థలపై దాడులు చేయించడానికా? రాష్ట్ర సమస్యలను గాలికొదిలి, ఎవరైతే కోట్లు ఖర్చు పెట్టి గెలవగలరో, భాజపాకు అనుకూలంగా మాట్లాడతారో వాళ్ళకి మద్దతుగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు ఆదాని కి ఎందుకు ఇవ్వాల్సి వస్తుందో సమాధానం చెప్పాలి. ప్రతిపక్ష నాయకులు కూడా మాట్లాడలేని స్థితిలో ఉన్నాయి,ప్రజలు ఏమి కావాలో ఆలోచించే పరిస్థితి లేదు. ప్రతి ఒక్కరు ప్రశ్నించాలి ,ఇంత భారీ స్కాం పై ప్రతి ఒక్కరూ స్పందించాలి. రాజకీయాల్లో కార్పొరేట్ కంపెనీ ల జోక్యం నివారించాలని అన్నారు.

# మునిసిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం ?

జనగామ జనగామ మునిసిపల్ చైర్పర్సన్ పోకల జమునపై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధమైంది. బీఆర్ఎస్, కాంగ్రె?సకు చెందిన పలువురు కౌన్సిలర్లు క్యాంపునకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత చైర్పర్సన్ జమునతో పాటు మునిసిపల్ వైస్చైర్మన్ మేకల రాంప్రసాద్ వైఖరిపై విసుగు చెంది అవిశ్వాసానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. చైర్పర్సన్పై అవిశ్వాస తీర్మానానికి కొంతకాలంగా కౌన్సిలర్లు ప్రయత్నిస్తున్నారు. కాగా.. అవిశ్వాస తీర్మానం పెట్టాలంటే చైర్పర్సన్ పదవీకాలం మూడేళ్లు దాటి ఉండాలి.నేటి తో పదవి కాలం పూర్తి అవుతుండడంతో అవిశ్వాస తీర్మానానికి కౌన్సిలర్లు సిద్ధపడ్డారు. టీఆర్ఎ?సలో గెలుపొందిన 13 మంది కౌన్సిలర్లతో పాటు ముగ్గురు స్వతంత్రులు, కాంగ్రె?సకు చెందిన ఇద్దరు కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు ఇస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం రాత్రి కౌన్సిలర్లంతా చెప్పా పెట్టకుండా క్యాంపునకు వెళ్లారు. హైదరాబాద్ శివారులోని ఓ రిసార్ట్లో క్యాంపులో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, 19వ వార్డు కౌన్సిలర్ బండ పద్మయాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో క్యాంపునకు వెళ్లినట్లు సమాచారం.మునిసిపల్ చైర్పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. ఈ పదవిని గతంలో బండ పద్మ ఆశించి భంగపడ్డారు. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో కీలకంగా పనిచేస్తున్న బండపద్మ యాదగిరిరెడ్డి మునిసిపల్ చైర్పర్సన్ పదవిపై కొంతకాలంగా ఆశలు పెట్టుకున్నారు. ఇదే క్రమంలో కౌన్సిలర్లంతా ప్రస్తుత చైర్పర్సన్ ప్రవర్తనపై విసుగు చెందడం పద్మకు కలిసి వచ్చింది. ఈ క్రమంలో బండ పద్మ నేతృత్వంలోనే ఈ క్యాంపనకు శ్రీకారం పడినట్లు తెలుస్తోంది. కాగా.. అవిశ్వాసానికి తాము సిద్ధంగా ఉన్నామని కౌన్సిలర్లంతా అదనపు కలెక్టర్కు లేఖ రాయాల్సి ఉంటుంది. లేఖ ఆధారంగా అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగనుంది. అదనపు కలెక్టర్ లేక రాసే పనిలో ఉన్నట్లుగా సమాచారం. ప్రస్తుత చైర్పర్సన్ వైఖరిపై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సైతం అసంతృప్తితో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ముత్తిరెడ్డికి అతి దగ్గరగా ఉండే కౌన్సిలర్లు సైతం క్యాంపునకు వెళ్లడంతో ఎమ్మెల్యే కనుసన్నల్లోనే క్యాంపునకు తెరలేపినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# శ్రీటిటిదేవస్థానం మొబైల్ యాప్ను ప్రారంభించిన టిటిడి ఛైర్మన్

తిరుమల భక్తులకు మరింత మెరుగైన డిజిటల్ సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా శ్రీటిటిదేవస్థానం పేరుతో రూపొందించిన మొబైల్ యాప్ను టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ భక్తుల కోసం ఇప్పటివరకు గోవింద మొబైల్ యాప్ ఉండేదని, దీన్ని మరింత ఆధునీకరించి మరిన్ని అప్లికేషన్లు పొందుపరచి నూతన యాప్ను రూపొందించామని తెలిపారు. ఈ మొబైల్ యాప్ ద్వారా భక్తులు తిరుమల శ్రీవారి దర్శనం, సేవలు, వసతి, అంగప్రదక్షిణ, సర్వదర్శనం, శ్రీవారి సేవ బుక్ చేసుకోవచ్చన్నారు. విరాళాలు కూడా ఇదే యాప్ నుండి అందించవచ్చని చెప్పారు. పుష్ నోటిఫికేషన్ల ద్వారా తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే ఉత్సవాల వివరాలు ముందుగా తెలుసుకోవచ్చని, ఎస్వీబీసీ ప్రసారాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఈ యాప్ ద్వారా చూడవచ్చని తెలిపారు.

తిరుమలకు సంబంధించిన సమస్త సమాచారం ఈ యాప్లో ఉందని, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. జియో సంస్థ సహకారంతో టిటిడి ఐటి విభాగం ఈ యాప్ను రూపొందించినట్టు వివరించారు. సామాన్య భక్తులకు స్వామివారి సేవలు, దర్శనం, టికెట్లు, వసతి సులువుగా అందించేందుకు ఆన్లైన్ ద్వారా క్లౌడ్ టెక్నాలజిని ఉపయోగిస్తున్నామని తెలిపారు. తద్వారా ప్రతినెలా దర్శనం, సేవలు, శ్రీవాణి టికెట్లతో పాటు తిరుమల, తిరుపతిలో వసతి కూడా ముందుగానే బుక్ చేసుకోగలుగుతున్నారని వివరించారు. నూతన యాప్ సేవలపై భక్తుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి అవసరమైతే మరిన్ని పొందుపరుస్తామని చెప్పారు.

## దర్శన టికెట్లు, సేవాటికెట్ల బుకింగ్తో పాటు సమస్త సమాచారం నిక్షిప్తం

భక్తులకు డిజిటల్ గేట్ వే

టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి

భక్తులకు సంబంధించిన అన్ని అవసరాల కోసం డిజిటల్ గేట్ వేగా ఈ యాప్ ఉపయోగపడుతుందని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి అన్నారు. భక్తులు లాగిన్ అయ్యేందుకు యూజర్ నేమ్తోపాటు ఓటిపి ఎంటర్ చేస్తే చాలని, పాస్వర్డ్ అవసరం లేదని చెప్పారు. కంప్యూటర్ వాడడం తెలియనివారు కూడా వినియోగించేందుకు వీలుగా ఈ ప్రపంచస్థాయి యాప్ను రూపొందించినట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్, జియో ప్లాట్ఫామ్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనీష్ షా, ఐటి సలహాదారు అమర్, ఐటి జిఎం సందీప్, యాప్ను రూపొందించిన బృందం పాల్గొన్నారు.

### లోకేష్ పాదయాత్రలో సొమ్మసిల్లి పడిపోయిన నందమూరి తారకరత్న

చిత్తూరు జనవరి 27 టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేడు కుప్పం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ పాదయాత్రలో పాల్గొన్న నటుడు నందమూరి తారకరత్న అస్వస్థతకు గురయ్యారు. లోకేష్ పాదయాత్రలో నడుస్తూ సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం కుప్పం కేసీ ఆస్పత్రికి తరలించారు. బాలకృష్ణ సైతం ఆసుపత్రికి చేరుకున్నారు. నిన్నటి నుంచి కూడా నారా లోకేష్‌తో పాటు పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

# కుప్పంలో మళ్లీ బ్యానర్ల రగడ

చిత్తూరు కుప్పంలో మళ్ళీ బ్యానర్ల రగడ రగులుకుంది. నారా లోకేష్ పాదయాత్ర నేపథ్యంలో ఏర్పాటు చేసిన బ్యానర్లను గుర్తు తెలియని వ్యక్తులు చింపివేసారు. కుప్పంలో చెరువు కట్ట మీద ఉన్న కౌన్సెలర్ సురేష్ ఏర్పాటు వేసిన బ్యానర్లు చించివేయడం కలకలం రేపింది. దీని పై టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి వైసిపి మధ్య బ్యానర్ల వివాదం చేలరేగింది.

# ఏవోబీలో మావోల భారీ డంప్ స్వాధీనం

విశాఖపట్నం ఆంధ్రా-ఒడిస్సా సరిహద్దులో మావోయిస్టుల డంప్ కలకలం సృష్టించింది. సరిహద్దుల వద్ద పోలీసులు భారీగా ఆయుధాల డంప్ స్వాధీనం చేసుకున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దు తులసి అటవీ ప్రాంతంలోని జార్జట్ట అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టి భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. డంపులో ఎయిర్ పిస్టల్, బ్యారల్ గ్రానైట్ లాంచర్ లను స్వాధీనం చేసుకున్నారు. 13 మందు పాత్రలు డంపు నుంచి బయటపడ్డాయి. ఎస్ ఎల్ ఆర్ తుపాకీ ఒకటి దొరికింది. మొత్తం 113 రకాల సామాగ్రి, పేలుడు సామాగ్రి, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్ట కదలికలపై కన్నేసిన ఇరు రాష్ట్రాల పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఈ డంప్ బయటపడింది. ఈ డంప్ బయటపడటంతో పోలీసుల తనిఖీలు పెంచారు. భారీగా ఆయుధాలు బయటపడటంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా అలజడి చెలరేగింది. అనుమానిత వ్యక్తుల గురించి ఆరా తీస్తున్నారు. పలుచోట్ల వాహనాల సోదాలు జరుపుతున్నారు

# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

పల్నాడు పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక టిప్పర్ పెళ్లి బృందం కారును ఢీకొంది. వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామం సమీపంలో ఘటన జరిగింది. ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మృతులలో కారుడ్రైవర్, ఒక మహిళా, ఇద్దరు చిన్నారులు వున్నారు. ఘటన సమయంలో పదిమంది కారులో ప్రయాణిస్తున్నారు. గాయపడిన వారిని మాచర్ల ప్రభుత్వ హాస్పటల్, తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు ప్రభుత్వం హాస్పటల్ తరలించారు.

# సీనియర్ నటి జమున కన్నుమూత

హైదరాబాద్ టాలీవుడ్ లో మరో విషాదం నెలకొంది. మాజీ ఎంపీ, ప్రముఖ తెలుగు సినీతార సీనియర్ నటి జమున కన్నుమూశారు. హైదరాబాద్లోని స్వగృహంలో ఆమె తుదిశ్వాస విడిచారు. తెలుగువారి సత్యభామగా జమున మనల్ని మెప్పించిన సంగతి అందరికి తెలిసిందే. వయోధికభారంతో, అనారోగ్య కారణాలతో హైదరాబాద్లోని ఆమె నివాసంలో కన్నుమూశారు. ఆమెకిప్పుడు 86 ఏళ్లు. జమున 1936 ఆగస్ట్ 30న హంపీలో జన్మించారు. తల్లిదండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యాదేవి. జమున బాల్యమంతా గుంటూరు జిల్లా దుగ్గిరాలలో గడిచింది. ఆమె 1953లో పుట్టిల్లు సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. రామారావు, అక్కినేని, జగ్గయ్య శోభన్బాబు, కృష్ణలాంటి అలనాటి అగ్రహీరోల సరసన నాయికగా నటించింది. ఎల్వీ ప్రసాద్ తెరకెక్కించిన మిస్సమ్మ సినిమా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఎన్ని పాత్రల్లో నటించినా ఆమెకు బాగా పేరు తెచ్చింది మాత్ర సత్యభామ క్యారెక్టర్. దాదాపు 198 సినిమాల్లో ఆమె నటించారు. తెలుగులోనే కాదు, తమిళం, కన్నడ, హిందీ సినిమాల్లో కుడా జమున నటించారు.





# ఆళ్లగడ్డ లో శ్రీ కృష్ణ దేవరాయల 553 జయంతి వేడుకలు.





నంద్యాల :- ఆళ్ళగడ్డలో ఘనంగా 553 శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు నిర్వహించిన బలిజ సంఘీయులు. దక్షిణ భారత మహారాజు శ్రీ కృష్ణ దేవరాయల జయంతిని ఆళ్ళగడ్డ బలిజ సంగం నాయకులు శెట్టి విజయ్ కుమార్, నల్లగట్ల బాలుడు ఆధ్వర్యంలో నాలుగురోడ్ల సర్కిల్ నుండి బారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీ క్రిష్ణ దేవరాయలు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో బలిజ సంఘీయులు నల్లగట్ల అనుముల నాగరాజు . ధూపం అభిమన్యుడు, పోలా గురుమూర్తి, యామా గుర్రప్ప, రామిశెట్టి వీరభద్రుడు, సిద్ది సత్యం, గూడూరు సంజీవ రాయుడు, గుత్తి నరసింహుడు, ముకుందాపురం సంజీవరాయుడు, అర్జిగారి నరసింహుడు, కశెట్టి నాగేశ్వరావు, సిద్ధి నారాయణ, మైలేరి మల్లయ్య, ఆర్ల నాగ శ్రీను, గ్రాంథి శ్రీను, జెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కొరకు ప్రత్యేక పూజలు

తుగ్గలి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని సీతరాముల దేవాలయం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర 400 రోజులపాటు,నాలుగు వేల కిలోమీటర్ల వరకు ఎటువంటి ఆటంకం లేకుండా దిగ్విజయంగా కొనసాగాలని ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు వారు తెలియజేశారు. పాదయాత్ర నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆటంకాలను సృష్టిస్తుందని వారు తెలియజేశారు. రాత్రికి రాత్రి చీకటి జీవోలను తీసుకొని వచ్చి,కొత్త కొత్త నిబంధనలను ఏర్పాటు చేస్తున్నారని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కుప్పం నియోజకవర్గం నుండి పాదయాత్ర మొదలవగానే అధికార పార్టీ నాయకులకు భయం మొదలైందని వారు తెలియజేశారు

# బద్వేల్ లో ఎలక్ట్రీషియన్ల ర్యాలీ



బద్వేలు, ఎలక్ట్రిషన్ డే సందర్భంగా శుక్రవారం శ్రీ చైతన్య ప్రైవేటు ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బద్వేల్ లోని ఎలక్ట్రిషన్లు అందరూ నాలుగు రోడ్లలో ర్యాలీ నిర్వహించారు .తదనంతరం ఎలక్ట్రిషన్లు అందరూ కలిసి గుండె ఆపరేషన్ చేయించుకున్న సీనియర్ ఎలక్ట్రీషియన్ సుందర్రావు గారికి శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు సాధన స్కూల్ శ్రీనివాసులు గారు మరియు శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబ్బరాయుడు ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య గారి చేతుల మీదుగా ఎలక్ట్రీషియన్లు అందరి సమక్షంలో సుందర్ రావు గారికి అందజేశారు .అంతేకాకుండా ఇటీవల బిల్డింగ్ వర్క్ చేస్తుండగా జరిగిన ప్రమాదంలో గాయపడిన ఈసీ నెంబర్ సి రవికుమార్ గారికి ఎలక్ట్రిషన్లు మరియు షాపు యజమానుల ద్వారా వచ్చిన ఆర్థిక సహాయం 11200 రూపాయలు శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ తరఫున సాధన స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు గారు మరియు ప్రెసిడెంట్ వాయిలేటి సుబ్బరాయుడు ,ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి కృష్ణయ్య, జాయింట్ సెక్రెటరీ రాజు ,మరియు ఎలక్ట్రిషన్ ల అందరి సమక్షంలో గాయపడిన ఎలక్ట్రిషన్ రవి గారికి అందజేయడం జరిగింది అంతేకాకుండా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య గారు మాట్లాడుతూ బద్వేల్ లోని ఎలక్ట్రిషన్లు ఎవరికి ఏమి జరిగినా అండగా శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఎప్పుడు అందుబాటులో ఉండి వారికి సహాయ సహకారాలు చేస్తుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్లు మరియు ఈసీ నెంబర్లు అందరూ పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ విమర్శించే స్థాయి మీకు లేదు

**--సుధాకర్ . జనసేన నాయకుడు**

నంద్యాల :- ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పై బైరెడ్డి రాజ శేఖర్ రెడ్డి పై జన సేన నాయకుడు సుధాకర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు ఆయన ఓ ప్రకటన లో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ను విమర్శించే







స్థాయి,అర్హత ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ కి మరియు బైరెడ్డి రాజ శేకర్ రెడ్డి కి లేదన్నారు. . 2014 ఎన్నికల సమయంలో నంద్యాలలో పవన్ కళ్యాణ్ సభ నిర్వహించడానికి ఎవరెవరి వెళ్ళారో గుర్తు తెచ్చుకోవాలని ఆయన అన్నారు , ఆరోజు తెలియదా పవన్ కళ్యాణ్ కు అనుభవం లేదని. శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పవన్ కళ్యాణ్ ను విమర్శించడం మానుకొని నంద్యాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని సూచించారు. బైరెడ్డి రాయలసీమలో పవన్ ని తిరగనియ్యను అని మాట్లడటం సరైంది కాదు ముందు నీవు ఏ పార్టీ నీఇంటి లోని మీ కూతురు ఏ పార్టీ మీ కొడుకు వరుస ఐనా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఏ పార్టీ ముందు నీ ఇంటిని సరి చేసుకో అంటూ ఘాటుగా స్పందించారు.

## సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పులి శేఖర్ కు సన్మానం

తుగ్గలి: గణతంత్ర దినోత్సవ పురస్కరాల్లో ఉత్తమ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ గా ప్రశంసా పత్రం పొందిన తుగ్గలి సచివాలయ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పులి శేఖర్ కు తుగ్గలి సచివాలయ సిబ్బందిని శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు. శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని గ్రామ సచివాలయం నందు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,పంచాయతీ సెక్రెటరీ రాజు నాయక్ మరియు తుగ్గలి సచివాలయ సిబ్బంది శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్ పులి శేఖర్ కు అవార్డు రావడం చాలా సంతోషకరమని,ప్రజలకు సేవ చేయడానికి ఎంతో కృషి చేస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ అశోక్, సచివాలయ ఏఎన్ఎమ్ మహాలక్ష్మి,వివిఎ లోహిత్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేష్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాక్షస పాలన పోయి రామ రాజ్యం రావాలి

**నారా లోకేష్ యువాగళం పాద యాత్ర జయప్రదం కావలి**

**శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి దర్గాలో ప్రత్యేక ఫేతేహాలు**



కౌతాళం : రాక్షస పాలన పోయి రామ రాజ్యం రావాలి అని దుష్టుని పాలన లొ ప్రజలు విసిగి పోయారని మంత్రాలయం నియోజకవర్గం అభ్యర్థి ఉలిగాయ్యా పేర్కొన్నారు. శుక్రవారం కౌతాళం మండలంలో వెలసిన శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరు. వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించే దిశలో తెలుగుదేశం పార్టీ పయనిస్తుందని పేర్కొన్నారు. ప్రతి గుండె గడపను తడుతూ, ప్రతి మనస్సును పలకరిస్తూ, నేనున్నాను అనే బరోసా ఇస్తూ, కార్యకర్తల తోడుతో, అభిమానుల అండతో, ఆడపడుచుల దీవెనలతో, రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో,అప్రతిహతంగా మీ పాదయాత్ర సాగాలని కోరుకుంటూ సీనియర్ నాయకులు మంత్రాలయం ఉలిగయ్య అనందాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి దర్గాలో దర్శించుకుని 101 టెంకాయలు అభిమానులు కొట్టారు. దర్గా ధర్మ కర్త సయ్యద్ పీర్ మున్న పాష చిన్న మున్నా పషా ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. కుప్పం నుంచి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర దిగ్వజంగా సాగాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లక్కే గోవిందు, నరసింహ స్వామి, నీలకంఠ, మౌల, కృష్ణారెడ్డి, బుడదొడ్డి, మైనార్టీ మండల నాయకుడు రెహమాన్, కృష్ణ, వలి, శ్రీరాములు,ముకన్నా, కురువ రమేష్ వీర్లింగ షేకు, ఉ మేష్ గౌడ్,గొట్టయ్య, బాలకృష్ణ అభిమానులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుట్టబొమ్మ ఎత్తింది బతుకమ్మ!



సల్మాన్ ఖాన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కిసీకీ భాయ్ కిసీకీ జాన్'. తమిళ బ్లాక్ బస్టర్ 'వీరమ్' ఆధారంగా ఈ మూవీని హిందీలో రీమేక్ చేస్తున్నారు. ఫర్హాద్ షమ్జి దర్శకత్వం వహిస్తున్నాడు. బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తున్నఈ మూవీలో తనకు సోదరుడిగా కీలక పాత్రలో విక్టరీ వెంకటేష్ నటిస్తున్న విషయం తెలిసిందే. జగపతిబాబుతో పాటు ఈ మూవీలో భూమిక భాగ్యశ్రీ మాళ్విక శర్మ అభిమన్యు సింగ్ నటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటూ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈద్ సందర్భంగా ప్రత్యేకంగా ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. చాలా ఏళ్ల విరామం అనంతరం 'అనారి' తరువాత విక్టరీ వెంకటేష్ నటిస్తున్న బాలీవుడ్ మూవీ ఇది. 'కభీ ఈద్ కభీ దివాలీ' గా ముందు టైటిల్ ని ఫైనల్ చేసిన చిత్ర బృందం మూవీ టైటిల్ పై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సల్మాన్ ఖాన్ చివరికి'కిసీకీ భాయ్ కిసీకీ జాన్' అనే టైటిల్ ని ఫైనల్ చేసుకున్నారు. చాలా రోజుల తరువాత విక్టరీ వెంకటేష్ నటిస్తున్న బాలీవుడ్ సినిమా కావడంతో దక్షిణాదిలోనూ ఈ మూవీపై క్రేజ్ ఏర్పడింది. అందుకు తగ్గట్టే దక్షిణాది వారిని ఆకట్టుకునే కథ కథనాలతో ఈ మూవీని తెరకెక్కించినట్టుగా తెలుస్తోంది. అంతే కాకుండా ఈ సారి కూడా సల్మాన్ ఖాన్ ఎంటర్ టైన్ మెంట్ తో పాటు యాక్షన్ ఘట్టాలనే నమ్ముకున్నట్టుగా తెలుస్తోంది. జనవరి 25న షారుక్ ఖాన్ నటించిన 'పఠాన్' మూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో నటించాడు. దీంతో ఈ మూవీ రిలీజ్ చేసిన థియేటర్లలో సల్మాన్ ఖాన్ నటించిన 'కిసీకి భాయ్ కిసీకీ జాన్' టీజర్ ని చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. టీజర్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. ఈ మూవీలో పూజా హెగ్డేకు సోదరుడిగా కీలక పాత్రలో వెంకటేస్ నటిస్తున్న విషయం తెలిసిందే. హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలతో ఫ్యామిలీ ఆడియన్స్ ని ఆకట్టుకునే సీన్ లతో సినిమా సాగుతుందని టీజర్ తో స్పష్టమవుతోంది. ఇందులో పూజా హెగ్డే విక్టరీ వెంకటేష్ బతుకమ్మ ఎత్తుకుని సందడిగా వెళుతున్న దృశ్యాలు కూడా కలర్ ఫుల్ గా వున్నాయి. అంతే కాకుండా సినిమాలో యాక్షన్ ఘట్టాలు పీక్స్ లో వున్నట్టుగా కొన్ని ఫైట్స్ కనిపించాయి. యాక్షన్ ఘట్టాలతో పాటు సంప్రదాయ బద్దంగా సాగే ఫ్యామిలీ సన్నివేశాలకు సంప్రదాయాలకు సినిమాలో పెద్ద పీట వేసినట్టుగా తెలుస్తోంది. ఈ ఏడాది ఈద్ సందర్భంగా ఈ మూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ మూవీకి ఏకంగా ఏడుగురు సంగీత దర్శకులు పని చేయడం విశేషం. ఇందులో దేవిశ్రీప్రసాద్ కూడా ఒక పాటను సంగీతం అందించాడు.




# పాదగయ క్షేత్రంలో ఎన్టీఆర్ డైరెక్టర్!

వంటి పాన్ ఇండియా వండర్ తరువాత యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ఓ భారీ పాన్ ఇండియా మూవీని తెరపైకి తీసుకురానున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ 30వ ప్రాజెక్ట్ గా అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న ఈ మూవీ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా? అని ఎన్టీఆర్ అభిమానులు గత కొన్ని నెలలుగా ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇదుగో అదుగో అంటూ వార్తలు వినిపిస్తున్నా ఇప్పటి వరకు పట్టాలెక్కలేదు. నెలలు గడుస్తున్నా ఇప్పటికైనా ఈ మూవీ సెట్స్ పైకి వచ్చేనా అని అభిమానులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతూ మేకర్స్ పై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎట్టకేలకు అభిమానుల నిరీక్షణ ఫలించబోతోంది. ఈ ఊవీ రెగ్యులర్ షూటింగ్ ని ఫిబ్రవరి నుంచి మొదలు పెడుతున్నామంటూ చిత్ర బృందం ఇటీవల పోస్టర్స్ ని విడుదల చేసి క్లారిటీ ఇచ్చేసింది. హైవోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని దర్శకుడు కొరటాల శివ తెరపైకి తీసుకురాబోతున్నారు. 'జనతాగ్యారేజ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తరువాత మరోసారి కొరటాల శివ - యంగ్ టైగర్ ఎన్టీఆర్ ల కలయికలో రానున్న ఈ మూవీపై అభిమానులు భారీ అంచనాలే పెట్టుకున్నారు. ఆ అంచనాలకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో ఈ మూవీ వుండనుందని తెలుస్తోంది. ఎన్టీఆర్ ఆర్ట్స్ నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో యువ సుధా ఆర్ట్స్ బ్యానర్ పై సుధాకర్ మిక్కిలినేని ఈ మూవీని నిర్మిస్తున్నారు. త్వరలో ఎన్టీఆర్ 30వ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో చిత్ర దర్శకుడు



కొరటాల శి పిఠాపురంలో సందడి చేశారు. అక్కడి పాదగయా క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆసక్తికరంగా మారింది. గతంలో ఏ సినిమా షూటింగ్ టైమ్ లో ఇలా వ్యవహరించని కొరటాల శివ ఎన్టీఆర్ 30వ సినిమా ప్రారంభానికి ముందు ఇలా ప్రత్యేఊక పూజలు నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.'ఆచార్య' వరకు బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకున్న కొరటాల శివ 'ఆచార్య' తరువాత కొంత టెన్షన్ కు గురయ్యారు. ఎన్టీఆర్ 30 విషయంలో మరింత వొత్తిడి పెరగడంతో ఈ మూవీ కోసం చాలా జాగ్రత్తలు తీసుకున్నారట. ఆ కారణంగానే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ఆలస్యం అవుతూ వచ్చిందని ఇన్ సైడ్ టాక్.

# సైనాకు చేదు అనుభవం

జకార్తా: ఈ ఏడాది ఆడుతున్న మూడో టోర్నమెంట్‌లోనూ భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ ప్రిక్వార్టర్ ఫైనల్ దశను దాటలేకపోయింది. మలేసియా ఓపెన్‌లో తొలి రౌండ్‌లో, ఇండియా ఓపెన్‌లో ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన సైనా... తాజాగా ఇండోనేసియా మాస్టర్స్ సూపర్-500 టోర్నీలోనూ ప్రిక్వార్టర్ ఫైనల్లోనే నిష్క్రమించింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 28వ ర్యాంకర్ సైనా 15-21, 7-21తో ప్రపంచ 11వ ర్యాంకర్ హాన్ యు (చైనా) చేతిలో పరాజయం పాలైంది. కేవలం 29 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సైనా ఏ దశలోనై చైనా ప్లేయర్‌కు పోటీనివ్వలేకపోయింది. తొలి గేమ్‌లోనైతే సైనా ఆరంభంలోనే వరుసగా 10 పాయింట్లు కోల్పోయి 0-10తో వెనుకబడిపోయింది. ఇక రెండో గేమ్‌లో సైనా తొలుత వరుసగా మూడు పాయింట్లు, అనంతరం వరుసగా ఎనిమిది పాయింట్లు సమర్పించుకొని కోలుకోలేకపోయింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 19-21, 21-8, 21-17తో ఎన్జీ జె యోంగ్ (మలేసియా)పై గెలుపొందాడు.



:పోటీకి సిద్ధమైన రెజ్లర్లు

ఈ ఏడాది తొలి అంతర్జాతీయ టోర్నీ జాగ్రెబ్ ఓపెన్ గ్రాండ్‌ప్రిలో బరిలోకి దిగేందుకు భారత అగ్రశ్రేణి రెజ్లర్లు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1 నుంచి 5 వరకు క్రొయేషియాలో జరిగే ఈ టోర్నీలో టోక్యో ఒలింపిక్స్ పతక విజేతలు బజరంగ్, రవి కుమార్, దీపక్ పూనియాలు పోటీపడనున్నారు. వీరితోపాటు మహిళా స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, అన్షు మలిక్ బరిలోకి దిగనున్నారు. ఒకవైపు భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిపై లైంగిక వేధింపుల ఆరోపణలపై విచారణ కమిటీ ఏర్పాటు కాగా.. మరోవైపు ఈ మేరకు రెజ్లర్లు టోర్నీకి సిద్ధం కావడం విశేషం

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**